ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 30.11.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. లోహ హస్తకళా నైపుణ్యంలో కరీంనగర్ కళాకారులు ప్రతిభ ప్రశంసనీయమైనదని, ఈ తరహా కళాకృతులు వోకల్ ఫర్ లోకల్ కు మరింత ఊతం అందిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో అన్నారు.

2. రేపటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ జిల్లాల్లో వరుసగా పర్యటించి.. పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తారు.

3. భూసార పరిరక్షణలో సహజ వ్యవసాయం కీలక భూమిక పోషిస్తుందని , ఈ విధానాన్ని కేంద్రప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

4. దిత్వా తుపాను ప్రభావంతో రాగల 24 గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.

మన్ కీ బాత్

వోకల్ ఫర్ లోకల్

దేశంలో  ప్రస్తుతం స్వదేశీ  పవనాలు వీస్తున్నాయని       ,దేశ ప్రజలు స్వదేశీ ఉత్పత్తుల వైపు ఆసక్తి చూపిస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈరోజు ఆకాశవాణి ద్వారా మనకి బాత్  128వ సంచికలో ఆయన దేశ ప్రజలతో తన మనోభావాలను పంచుకున్నారు. యువతరం ఒకల్ ఫర్ లోకల్ ను తమ జీవన విధానంగా మార్చుకోవటం శుభ పరిణామంగా ఆయన అభివర్ణించారు. అలాగే తాను ఇటీవల జపాన్, ఇటలీ పర్యటనలో భాగంగా ఆదేశాల ప్రధానమంత్రులకు వెండి బుద్ధుడి ప్రతిరూపాన్ని, పుష్పాలంకరణతో కూడిన వెండి దర్పణాన్ని బహుకరించానని.. ఇది తెలంగాణలోని కరీంనగర్ కు చెందిన కళాకారుల లోహ నగిషీ కళానైపుణ్యాన్ని ఆవిష్కరిస్తుందని ఆయన పేర్కొన్నారు.

బైట్

............................................................

ఆహార ధాన్యాలు

భారతదేశం 357       మిలియన్ టన్నుల ఆహార ధాన్యాల ఉత్పత్తితో వ్యవసాయరంగంలో చారిత్రాత్మక రికార్డు సృష్టించిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఈరోజు మన్ కీ బాత్ 128వ సంచికలో ఆకాశవాణి

ద్వారా ఆయన ప్రసంగించారు. గత దశాబ్దంతో పోలిస్తే.. ఆహారధాన్యాల ఉత్పత్తి 100 మిలియన్ టన్నులు పెరిగిందని ఆయన వెల్లడించారు.

బైట్

..................................................

సహజ వ్యవసాయం

సహజ వ్యవసాయం దేశ ప్రాచీన సాగు విధానాల్లో ఎంతో కీలకమైందని, భూసార పరిరక్షణలో ఈ వ్యవసాయ విధానం ఎంతగానో ఉపకరిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. ఈ తరహా వ్యవసాయాన్ని దక్షిణ భారతదేశంలో కొందరు ఔత్సాహిక రైతులు అవలంభించడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ విధానాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

బైట్

......................................................................................................

శీతాకాలం పర్యాటకం

శీతాకాల పర్యాటకాన్ని ఆర్థిక వ్యవస్థకు అనేక దేశాలు ప్రధాన వనరులుగా ఉపయోగించుకుంటున్నాయని ప్రధానమంత్రి అన్నారు. దేశంలో శీతాకాల పర్యటక అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయని, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలు శీతాకాలంలో పర్యాటకుల్ని ఆకర్షిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

బైట్

.....................................................................

క్రీడలు- నవంబర్

క్రీడల పరంగా ఈ నవంబర్ నెలలో మనదేశంలో ఎన్నో అద్భుతాలు జరిగాయని ప్రధాని మోదీ అన్నారు. భారత మహిళల జట్టు మహిళల ప్రపంచ కప్ గెలుచుకోవడం, టోక్యోలో జరిగిన బధిరుల ఒలింపిక్స్ లో  మన దేశం 20 పతకాలు సాధించడం, కబడ్డీ ప్రపంచకప్ గెలుచుకోవడం, ప్రపంచ బాక్సింగ్ కప్ టోర్నమెంటులో మన క్రీడాకారులు 20 పథకాలు సాధించడం మన దేశానికి గర్వకారణమని ఆయన ప్రశంసించారు.

బైట్

.............................................................................

హైదరాబాద్

విమానాల నిర్వహణ, మరమ్మతు, పున     :పరిశీలన రంగంలో మన దేశం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని ప్రధానమంత్రి అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లీప్ ఇంజిన్ సౌకర్యాన్ని ఇటీవల హైదరాబాద్ లో ప్రధానమంత్రి ప్రారంభించారు. అలాగే గతవారం హైదరాబాద్ లో ప్రారంభించిన స్కై రూట్ ఇన్ఫినిటీ క్యాంపస్ దేశ అంతరిక్ష వ్యవస్థలో మరో ముందడుగా ఆయన అభివర్ణించారు.

బైట్

**మన్ కీ బాత్ స్పందన**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని విన్న పలువురు ఆకాశవాణికి తమ స్పందనను తెలియజేశారు.

**BYTES**

**ANNOUNCEMENT**

ప్రధానమంత్రి మన్ కీ బాత్ ప్రసంగానికి తెలుగు అనువాదం ఈ రాత్రి 8 గంటల కు పునఃప్రసారమవుతుంది

**DESK**

రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటన

డిసెంబర్ రెండవ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటిస్తారు. ఈ సందర్భంగా ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని ఆయన ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. కాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపటి నుంచి వివిధ జిల్లాలలో పర్యటిస్తారు.

డెస్క్

ఎమ్మెల్సీ కవిత

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనలకు సిద్ధం కావడం పట్ల ఎమ్మెల్సీ కవిత అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీల ఎన్నికలకు ఏర్పాట్లు జరుగుతున్న తరుణంలో జిల్లా కేంద్రాలలో అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయడం అంటే ఎన్నికల్లో రాజకీయంగా ప్రయోజనాన్ని పొందడం కోసమేనని ఆమె ఆరోపించారు.

డెస్క్

కరెంట్ ఛార్జీలు

వచ్చే ఆర్థిక సంవత్సరం 2026- 27 లో కరెంటు చార్జీలు పెంచకూడదని డిస్కామ్ లు నిర్ణయం తీసుకున్నాయి.వచ్చే ఏడాదికి సంబంధించిన ARR, టారిఫ్ ప్రతిపాదనలను ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ లో దాఖలు చేశాయి.

డెస్క్

టెట్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష - టెట్ కు దరఖాస్తు గడువు నిన్న టితో ముగిసింది. వచ్చే జనవరి 3 నుంచి 31 తేదీల మధ్య పరీక్షలు జరుగుతాయి. ప్రస్తుతం ఉద్యోగంలో కొనసాగుతున్న టీచర్లకు సైతం టెట్ తప్పనిసరి కావడంతో 70వేల 851 మంది టీచర్లు దరఖాస్తు చేసుకున్నారు. రెండేళ్లలో టెట్ లో ఉత్తీర్ణత

సాధించకపోతే.. ఉద్యోగంలో కొనసాగలేరని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది . దీంతో ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులతో పాటు గురుకులాలు , కేజీబీవీల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సైతం టెట్ కు దరఖాస్తులను సమర్పించారు.

డెస్క్

వర్షాలు

నైరుతి బంగాళాఖాతంలో ఉత్తర దిశగా దిత్వా తుఫాన్ ప్రయాణిస్తోంది. పుదుచ్చేరికి 110 కి.మీల దూరంలో.. చెన్నైకి 180 కి.మీ ల దూరంలో దిత్వా కేంద్రీకృతమైంది. ఈరోజు అర్ధరాత్రికి వాయుగుండగా మారనుందని భారత వాతావరణ విభాగం తెలిపింది. ఈ తుపాను ప్రభావంతో రాగల 24 గంటల్లో తెలంగాణ వ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని సూచించింది. ముఖ్యంగా ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఎల్లుండి కూడా పలు జిల్లాల్లో తేలికపాటి వానలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

పీఎస్